# ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులదే కీలకపాత్ర

**వడ్లమూడి (పొన్నూరు), న్యూస్‌టుడే :** ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులదే కీలక పాత్ర అని జేఎస్ఎస్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ ఆచార్యులు డాక్టర్ అడెపు రమేష్ పేర్కొన్నారు. బుధవారం చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో క్లినికల్ ఫార్మసీ ప్రాక్టీస్ ఎ టూల్ ఫర్ బెటర్ పేషెంట్ కేర్ అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఫార్మసీ విద్యార్థులకు మందుల దుకాణాల్లోనే కాకుండా వైద్యశాలల్లోను ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వివరించారు. రోగి సంరక్షణ, వైద్య విధానం తదితర విభాగాల్లో ప్రతిభావవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు శ్రీకృష్ణదేవరాయలు, ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ రమేష్

**Eenadu - 07.01.2016**

# క్లినికల్ ఫార్మాసిస్టులదే కీలకపాత్ర



**చేబ్రోలు:** ఆరోగ్య సంరక్షణలో క్లినికల్ ఫార్మాసిస్టులదే కీలకపాత్ర అని జేఎస్ఎస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ డాక్టర్ ఆడెపు రమేష్ అన్నారు. చేబ్రోలు మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో బుధవారం 'క్లినికల్ ఫార్మసీ ప్రాక్టీస్- ఏ టూల్ ఫర్ బెటర్ పేషెంట్ కేర్' అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు వైద్యశాలల్లోనూ ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. చాలా ఆస్పత్రులు ఫార్మా-డి పూర్తి చేసుకున్న వారిని క్లినికల్ ఫార్మాసిస్టులుగా నియమించుకుంటున్నాయని వివరించారు. రోగి సంరక్షణ, వైద్యవిధానం తదితర విభాగాల్లో ప్రభావవంతంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ శ్రీకృష్ణదేవరాయలు, ప్రిన్సిపాల్ శ్రీనివాసబాబు పాల్గొన్నారు.

**Sakshi - 07.01.2016**